रजिस्ट्री सं डी--२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి--221

[मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ

भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १. | नई दिल्ली | सोमवार | ८ अप्रैल, २०१३/१४ | फाल्गुन | खंण्ड २२ |
| **No.1** | **New Delhi** | **Monday** | **8 April, 2013/14** | **Phalgun** | **Vol. 22** |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 8 ఏప్రిల్, 2013/14 | ఫాల్గుణ | సంపుటము 22 |

MINISTRY OF LAW AND JUSTICE
(LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 04th February, 2013/Magha, 1934 Nandana.

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Transplantation of Human Organs Act, 1994 (Act No.42 of 1994), (2) The Airports Authority of India Act, 1994 (Act No.55 of 1994), (3)The Airports Economic Regulatory Authority of India Act, 2008 (Act No. 27 of 2008) and (4) The Gram Nyayalayas Act, 2008 (Act No. 4 of 2009) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Text thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Text (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

F-1

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) మానవ అవయవముల మరియు కణజాలముల మార్పిడి చట్టము, 1994 (1994లోని 42వ చట్టము), (2) భారత విమానాశ్రయముల ప్రాధికార సంస్థ చట్టము, 1994 (1994లోని 55వ చట్టము), (3) భారత విమానాశ్రయముల ఆర్థిక క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ చట్టము, 2008 (2008లోని 27వ చట్టము) మరియు (4) గ్రామ న్యాయాలయముల చట్టము, 2008 (2009లోని 4వ చట్టము) యొక్క తెలుగు అనువాదమును రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదమును ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# భారత విమానాశ్రయముల ఆర్థిక క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ చట్టము, 2008

(2008లోని 27వ చట్టము)

[5 డిసెంబరు, 2008]

**విమానాశ్రయములలో అందించుచున్న వైమానిక సేవలకైన టారిఫ్ మరియు ఇతర ప్రభారములను క్రమబద్ధము చేయుటకు, విమానాశ్రయములు పనిచేయు విధానములోని ప్రమాణముల పరివీక్షణకై విమానాశ్రయముల ఆర్థిక క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థను ఏర్పాటు చేయుటకు మరియు వివాదముల న్యాయ నిర్ణయము మరియు అపీళ్ల పరిష్కారమునకై అపిలేట్ ట్రిబ్యునల్ స్థాపించుటకు సంబంధించిన లేక వాటి ఆనుషంగికమైన విషయములను నిబంధించుటకైన చట్టము.**

భారత గణరాజ్యపు యాభై తొమ్మిదవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

## అధ్యాయము - 1

## ప్రారంభిక

సంగ్రహనామము, ప్రారంభము మరియు వర్తింపు.

1.(1) ఈ చట్టమును భారత విమానాశ్రయముల ఆర్థిక క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ చట్టము, 2008 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

(3) ఇది,-

(ఎ) సాయుధ బలగాలు లేక సంఘము యొక్క పారామిలటరీ బలగాలకు చెందిన లేక వాటి నియంత్రణకు అధ్యధీనమైయున్న విమానాశ్రయములు మరియు విమాన క్షేత్రములు కానట్టి ఇతర వాయు రవాణా సేవలను నిర్వహిస్తున్న లేక నిర్వహించుటకు ఉద్దేశించిన అన్ని విమానాశ్రయములకు;

(బి) అన్ని ప్రైవేటు విమానాశ్రయములు మరియు లీజుకు ఇవ్వబడిన విమానాశ్రయములకు;

(సి) అన్ని సివిలు ఎన్‌క్లైవులకు;

(డి) అన్ని ప్రధాన విమానాశ్రయములకు,

వర్తించును.

నిర్వచనములు.

2. ఈ చట్టములో సందర్భమును బట్టి అర్థము వేరువిధముగా ఉన్ననే తప్ప,-

(ఎ) "వైమానిక సేవలు" అనగా-

(i) విమాన రాకపోకల నిర్వహణకై నౌకాయానం, నిఘా మరియు దానికైన సమర్థ సమాచారము కొరకు;

(ii) విమానము దిగుటకు, నిలుచుటకు లేక పార్కింగు కొరకు లేక విమానాశ్రయములో విమాన నిర్వహణలకు, సంబంధించి ఇవ్వజూపిన ఏదేని ఇతర భూతల సౌకర్యము కొరకు;

(iii) విమానాశ్రయములో భూతల భద్రత సేవల కొరకు;

(iv) విమానాశ్రయములో విమానము, ప్రయాణీకులు మరియు రవాణా సరుకుకు సంబంధించి భూతల నిర్వహణ సేవల కొరకు;

(v) విమానాశ్రయము వద్ద సరుకు రవాణా సదుపాయము కొరకు;

(vi) విమానాశ్రయము వద్ద విమానమునకు ఇంధన సరఫరా కొరకు; మరియు

(vii) విమానాశ్రయములోని స్టేక్ హోల్డరు (లబ్ధిదారు) కొరకు కేంద్ర ప్రభుత్వము ఉద్దేశంలో కారణములను వ్రాతమూలకంగా నమోదు చేయబడుతూ ప్రాధికార సంస్థచే నిర్ధారించబడు ప్రభారములపై అందించు

ఏవేని సేవలు అని అర్థము.

(బి) "విమానాశ్రయము" అనగా సాధారణముగా రన్ వేలు ఉండి విమానములు దిగుటకు పైకి ఎగురుటకైన మరియు విమాన నిర్వహణ మరియు ప్రయాణీకుల సౌకర్యములు కలిగిన ప్రాంతము అని అర్థము మరియు ఇందులో విమాన చట్టము, 1934 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (2)లో నిర్వచింపబడిన విమానాశ్రయము చేరియుండును;

1934లోని 22వది.

(సి) "విమానాశ్రయ వినియోగదారు" అనగా ఒక విమానాశ్రయములో ప్రయాణీకుల లేక సరుకు రవాణా సౌకర్యములను వినియోగించుకొను ఎవరేని వ్యక్తి అని అర్థము;

(డి) "అపిలేటు ట్రిబ్యునలు" అనగా 17వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన విమానాశ్రయముల ఆర్థిక క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ అపిలేటు ట్రిబ్యునలు అని అర్థము;

(ఇ) "ప్రాధికార సంస్థ" అనగా 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద స్థాపించబడిన విమానాశ్రయముల ఆర్థిక క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ అని అర్థము,

(ఎఫ్) "సివిల్ ఎన్‌క్లేవ్" అనగా సంఘమునకు చెందిన ఏదేని సాయుధ బలగమునకు సంబంధించిన విమానాశ్రయములో ఆ విమానాశ్రయము నుండి ఏవైనా విమాన రవాణా సర్వీసులను వినియోగించుకొను వ్యక్తులచే ఉపయోగించబడు నిమిత్తము లేదా అట్టి సర్వీసు ద్వారా ఏదేని సామాను లేదా రవాణా సరుకులను నిర్వహించు నిమిత్తము కేటాయించబడిన ఏదేని స్థలము ఉంటే, అట్టి ఏదేని స్థలము అని అర్థము మరియు ఇందులో అట్టి స్థలముపై ఉన్న భవనము మరియు కట్టడము చేరియుండును;

(జి) "ఛైర్-పర్సన్" అనగా 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2, క్రింద నియమించబడిన ప్రాధికార సంస్థ యొక్క ఛైర్-పర్సన్ అని అర్థము;

(హెచ్) "లీజుకివ్వబడిన విమానాశ్రయము" అనగా భారత విమానాశ్రయముల

1994లోని 55వది. ప్రాధికార సంస్థ చట్టము, 1994 యొక్క 12-ఏ పరిచ్ఛేదము క్రింద లీజుకు ఇవ్వబడిన విమానాశ్రయము అని అర్థము;

(ఐ) "ప్రధాన విమానాశ్రయము" అనగా వార్షికంగా ఒకటిన్నర మిలియనుకు మించి ఉన్న ప్రయాణీకుల సామర్థ్యం కలిగియున్న లేదా ఆవిధంగా రూపకల్పన చేయబడిన ఏదేని విమానాశ్రయము లేదా కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నిర్దిష్టపరచునట్టి ఏదేని ఇతర విమానాశ్రయము అని అర్థము;

(జె) "సభ్యుడు" అనగా ప్రాధికార సంస్థ సభ్యుడు అని అర్థము; మరియు ఇందులో ఛైర్ పర్సన్ చేరియుండును;

(కె) "విహిత" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(ఎల్) "ప్రైవేటు విమానాశ్రయము" అనగా భారత విమానాశ్రయముల ప్రాధికార

1994లోని 55వది. సంస్థ చట్టము, 1994 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (ఎన్ఎన్)లో దానికి ఇవ్వబడిన అర్థమునే కలిగియుండును;

(ఎమ్) "వినియమములు" అనగా ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థచే చేయబడిన వినియమములు అని అర్థము;

(ఎన్) "సేవలనందించువారు" అనగా ఏదేని విమానాశ్రయములో వైమానిక సేవలు కల్పించి విమానమును ఎక్కు ప్రయాణీకుల నుండి వినియోగాభివృద్ధి ఫీజును విధించి మరియు వసూలు చేయుటకు అర్హతయున్న ఎవరేని వ్యక్తి అని అర్థము మరియు విమానాశ్రయమును నిర్వహించుచున్న ప్రాధికార సంస్థ చేరియండును.

(ఓ) "స్టేక్ హోల్డర్" అను పదపరిధిలో విమానాశ్రయమును, అక్కడ ఉన్న విమానయాన మార్గమును నిర్వహించు లైసెన్సుదారు, వైమానిక సేవలను అందించు వ్యక్తి మరియు ప్రాధికార సంస్థ అభిప్రాయంలో ప్రయాణీకుడు లేదా సరుకు రవాణా సదుపాయ వినియోగదారులకు ప్రాతినిధ్యము వహించు ఎవరేని వ్యక్తుల అసోసియేషను చేరియుండును;

(పి) ఈ చట్టములో ఉపయోగించబడి అయితే నిర్వచింపబడని పదములు మరియు పదబంధములకు మరియు భారత విమానాశ్రయముల చట్టము, 1994లో నిర్వచించబడిన పదములు మరియు పదబంధములు వరుసగా ఆ చట్టములో వాటికి ఇవ్వబడిన అర్థములనే కలిగియుండును.

1994లోని 55వది.

## అధ్యాయము - II

## విమానాశ్రయముల ఆర్థిక క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ

ప్రాధికార సంస్థను స్థాపన చేయుట.

3.(1) కేంద్ర ప్రభుత్వము, అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా, ఈ చట్టము ప్రారంభమైన తేదీ నుండి మూడు మాసములలోగా ఈ చట్టము ద్వారా లేక దాని క్రింద ఒసగబడిన అధికారములను వినియోగించుటకు మరియు అప్పగించబడిన కృత్యములను నిర్వ ర్తించుటకు విమానాశ్రయముల ఆర్థిక క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ అని పిలువబడు ఒక ప్రాధికార సంస్థను స్థాపన చేయవలెను.

(2) ప్రాధికార సంస్థ సదరు నామముతో శాశ్వత ఉత్తరాధికారమును మరియు సామాన్య మొహరును కలిగి నిగమ నికాయముగా నుండును మరియు చర, స్థిరాస్తులను రెండింటిని ఆర్జించుటకు, కలిగియుండుటకు మరియు వ్యయనము చేయుటకు మరియు కాంట్రాక్టు చేయుటకు దానికి అధికారము ఉండును. సదరు నామముతో ఇది దావా వేయవచ్చును మరియు దానిపై దావా వేయబడవచ్చును.

(3) ప్రాధికార సంస్థ యొక్క ప్రధాన కార్యాలయము, కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నిర్దిష్టపరచునట్టి ప్రదేశమున ఉండవలెను.

ప్రాధికార సంస్థ సంరచన.

4.(1) ప్రాధికార సంస్థ కేంద్ర ప్రభుత్వముచే నియమించబడు ఛైర్-పర్సన్ మరియు ఇద్దరు ఇతర సభ్యులతో కూడియుండవలెను:

అయితే, ప్రాధికార సంస్థ సైనిక వైమానిక రంగములోని సివిల్ ఎన్‌క్లేవ్ తో ప్రమేయమున్న విషయమును నిర్ణయించునపుడు, భారత ప్రభుత్వపు అదనపు కార్యదర్శి హోదా కంటే తక్కువ కానట్టి హోదాలో ఉండి, రక్షణ మంత్రిత్వ శాఖచే నామనిర్దేశితుడైన వ్యక్తి అదనపు సభ్యుడిగా ఉండును.

(2) ప్రాధికార సంస్థ యొక్క ఛైర్-పర్సన్ మరియు సభ్యులు, సామర్థ్యం, చిత్తశుద్ధి కలిగి విమానయాన, ఆర్థిక శాస్త్రము, న్యాయ, వాణిజ్య లేక వినియోగదారుల వ్యవహారములలో సరియైన విజ్ఞానము మరియు వృత్తిపరమైన అనుభవము కలిగిన వ్యక్తుల నుండి కేంద్ర ప్రభుత్వముచే నియమింపబడవలెను:

F-20

అయితే, భారత ప్రభుత్వ కార్యదర్శి లేక అదనపు కార్యదర్శి పదవి లేక కేంద్ర లేక రాజ్య ప్రభుత్వములో ఏదేని సమాన హోదాగలిగిన పదవిని మూడు సంవత్సరములకు తక్కువ కానట్టి కాలావధికి నిర్వహించియుండిననే తప్ప, ప్రభుత్వ సర్వీసులో ఉండిన లేక ఉన్న వ్యక్తి సభ్యునిగా నియమింపబడరాదు.

(3) ఛైర్-పర్సన్ మరియు ఇతర సభ్యులు పూర్తికాలిక సభ్యులుగా ఉండవలెను.

(4) ఛైర్-పర్సన్ మరియు ఇతర సభ్యులు ఏదేని ఇతర పదవిని కలిగియుండరాదు.

(5) ఛైర్-పర్సన్ ప్రాధికార సంస్థ యొక్క ముఖ్యకార్యనిర్వహణాధికారిగా ఉండును.

(6) ప్రాధికార సంస్థ యొక్క ఛైర్-పర్సన్ మరియు ఇతర సభ్యులు 5వ పరిచ్ఛేదములో నిర్దేశించబడిన ఎంపిక కమిటీ యొక్క సిఫారసుపై కేంద్ర ప్రభుత్వముచే నియమింపబడవలెను.

సభ్యులను సిఫారసు చేయుట కొరకు ఎంపిక కమిటీ సంఘటన.

5.(1) కేంద్ర ప్రభుత్వము, 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (6) నిమిత్తము ఈ క్రింది వారితో కూడిన ఎంపిక కమిటీని సంఘటితము చేయవలెను, వారెవరనగా:-

(ఎ) కేబినెట్ కార్యదర్శి - ఛైర్మను;

(బి) పౌర విమానయాన మంత్రిత్వ శాఖలోని కార్యదర్శి - సభ్యుడు;

(సి) శాసన మరియు న్యాయమంత్రిత్వ శాఖలోని న్యాయవ్యవహారముల కార్యదర్శి - సభ్యుడు;

(డి) రక్షణ మంత్రిత్వ శాఖలోని కార్యదర్శి - సభ్యుడు;

(ఇ) పౌర విమానయాన మంత్రిత్వ శాఖచే నామనిర్దేశము చేయబడు ఒక నిపుణుడు - సభ్యుడు.

(2) ఛైర్-పర్సన్ లేక సభ్యుని మరణము, రాజీనామా లేక తొలగింపు వలన ఏదేని ఖాళీ ఏర్పడిన తేదీ నుండి ఒక మాసము లోపల మరియు ఛైర్-పర్సన్ లేక ఎవరేని సభ్యుని పదవీ కాలావధి ముగింపు లేక పదవీ విరమణకు ఆరు మాసములకు ముందుగా ఖాళీని భర్తీ చేయుటకై కేంద్ర ప్రభుత్వము ఎంపిక కమిటీకి నిర్దేశించవలెను.

(3) ఎంపిక కమిటీ దానికి నిర్దేశము చేయబడిన తేదీ నుండి ఒక మాసము లోపల ఛైర్-పర్సన్ మరియు సభ్యుల ఎంపికను పూర్తిచేయవలెను.

(4) ఎంపిక కమిటీ దానికి నిర్దేశింపబడిన ప్రతియొక్క ఖాళీకి రెండు పేర్ల ప్యానెలును సిఫారసు చేయవలెను.

(5) ప్రాధికార సంస్థ యొక్క ఛైర్-పర్సన్ లేక ఇతర సభ్యునిగా ఎవరేని వ్యక్తి నియామకమును సిఫారసు చేయుటకు ముందు, సభ్యునిగా అతని కృత్యములను నిర్వర్తించుటలో భంగపరచు ఏదేని ఆర్థికపరమైన లేక ఇతర హితము అట్టి వ్యక్తికి లేదని ఎంపిక కమిటీ సంతృప్తి చెందవలెను.

(6) ఎంపిక కమిటీలో ఏదేని ఖాళీ ఉన్నదను కారణ మాత్రముననే ఛైర్-పర్సన్ లేక ఇతర సభ్యుల నియామకము చెల్లనిది కారాదు.

ఛైర్-పర్సన్ మరియు సభ్యుల పదవీ నిబంధనలు మరియు ఇతర షరతులు మొదలైనవి.

6.(1) ఛైర్-పర్సన్ మరియు ఇతర సభ్యులు, వారు పదవిని చేపట్టిన తేదీ నుండి ఐదు సంవత్సరముల వరకు అట్టి పదవిని నిర్వహించెదరు. అయితే పునర్నియామకమునకు వారు అర్హులు కారు.

అయితే, ఛైర్-పర్సన్ లేక ఇతర సభ్యుడు,-

(ఎ) ఛైర్-పర్సన్ విషయములో అరవై ఐదు సంవత్సరముల వయస్సు; మరియు

(బి) ఇతర సభ్యుని విషయములో అరవై రెండు సంవత్సరముల వయస్సు వచ్చిన తరువాత

అట్టి పదవిని నిర్వహించరాదు.

**విశదీకరణ:-** ఈ ఉప-పరిచ్ఛేదము నిమిత్తము ఒక సభ్యుడు ప్రాధికార సంస్థ ఛైర్-పర్సన్‌గా నియమింపబడవచ్చును, అయితే ఒక వ్యక్తి ఛైర్-పర్సన్ గా నుండి సభ్యునిగా నియమింప బడుటకు అర్హుడు కాదు.

(2) ఛైర్-పర్సన్ మరియు ఇతర సభ్యులకు చెల్లించవలసిన జీతభత్యములు మరియు ఇతర సేవా నిబంధనలు మరియు షరతులు విహితపరచబడునట్టివిగా ఉండవలెను.

(3) ఛైర్-పర్సన్ మరియు ఇతర సభ్యుల జీతభత్యములు మరియు ఇతర సేవా షరతులు వారి నియామకము తరువాత వారికి అననుకూలముగా ఉండరాదు.

(4) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికినీ, ఛైర్-పర్సన్ లేక ఎవరేని సభ్యుడు,-

(ఎ) కేంద్ర ప్రభుత్వమునకు వ్రాతమూలకముగా మూడు మాసములకు తక్కువ కానట్టి నోటీసును ఇచ్చుట ద్వారా తన పదవిని పరిత్యజించవచ్చును; లేదా

(బి) 8వ పరిచ్ఛేదపు నిబంధనలననుసరించి అతనిని పదవి నుండి తొలగించ వచ్చును.

(5) ఛైర్-పర్సన్ లేక ఎవరేని సభ్యుడు అట్టి పదవిని నిర్వహించుట నుండి విరమించిన మీదట,-

(ఎ) అట్టి పదవిని విరమించిన తేదీ నుండి రెండు సంవత్సరముల కాలావధి వరకు కేంద్ర ప్రభుత్వము లేక ఏదేని రాజ్య ప్రభుత్వములో తదుపరి ఉద్యోగమునకు అర్హత కలిగియుండరు;

(బి) అట్టి పదవిని విరమించిన తేదీ నుండి రెండు సంవత్సరముల కాలావధి వరకు ప్రైవేటుతోసహా ఎటువంటి వాణిజ్య ఉద్యోగమును అంగీకరించరాదు; లేదా

(సి) ఏ ఇతర విధముగానైనను ప్రాధికార సంస్థ సమక్షములో ఏ వ్యక్తికి ప్రాతినిధ్యము వహించరాదు;

విశదీకరణ:- ఈ ఉప-పరిచ్ఛేదము నిమిత్తము,-

(ఎ) "కేంద్ర ప్రభుత్వము లేక రాజ్య ప్రభుత్వములో ఉద్యోగము" అను ప దములో ఏదేని స్థానిక లేక భారత రాజ్య క్షేత్రములోని ఏదేని ఇతర ప్రాధికార సంస్థ లేక కేంద్ర ప్రభుత్వము లేక రాజ్య ప్రభుత్వ నియంత్రణ క్రింద లేక రాజ్య ప్రభుత్వ స్వామిత్వము లేక నియంత్రణ క్రిందగల కార్పోరేషను లేక ఏదేని సొసైటీలోని ఉద్యోగము చేరియుండును.

(బి) "వాణిజ్యపరమైన ఉద్యోగము" అనగా వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక లేక ఆర్థికపరమైన వ్యాపారములోని ఏదేని రంగములో నియుక్తుడైన ఎవరేని వ్యక్తి లేక ఏజెన్సీ క్రింది ఏదేని హోదాలోని ఉద్యోగము అని అర్థము. ఇందులో కంపెనీ డైరెక్టరు లేక వ్యాపార సంస్థ యొక్క భాగస్వామి చేరియుండును మరియు స్వతంత్రముగా లేక వ్యాపార సంస్థ భాగస్వామిగా లేక సలహాదారుగా లేక కన్సల్టెంటుగా గాని ప్రాక్టీసు చేయుట కూడ చేరియుండును.

చైర్-పర్సన్ అధికారము.

7. చైర్-పర్సన్, ప్రాధికార సంస్థ యొక్క వ్యవహారముల నిర్వహణలో సాధారణ పర్యవేక్షణ మరియు ఆదేశములిచ్చు అధికారమును కలిగియుండును. ప్రాధికార సంస్థ యొక్క సమావేశములకు అధ్యక్షత వహించుటతోపాటుగా విహితపరచునట్టి ప్రాధికార సంస్థ యొక్క అధికారములను వినియోగించవలెను మరియు కృత్యములను నిర్వర్తించవలెను మరియు అట్టి ఇతర అధికారములను మరియు కృత్యములను నిర్వర్తించవలెను.

సభ్యుల తొలగింపు మరియు తాత్కాలిక నిలుపుదల.

8.(1) చైర్-పర్సన్ లేక సందర్భానుసారముగా అట్టి ఇతర సభ్యుడు,-

(ఎ) దివాలాదారునిగా న్యాయనిర్ణయము చేయబడినచో; లేక

(బి) కేంద్ర ప్రభుత్వ అభిప్రాయములో నీతి బాహ్యతతో కూడిన అపరాధమునకు దోషస్థాపితుడైనచో; లేక

(సి) సభ్యునిగా ఉండుటకు శారీరకముగాను, మానసికముగాను అసమర్థుడైనచో; లేక

(డి) సభ్యునిగా తన కృత్యములను నిర్వర్తించుటలో భంగపరచునట్టి ఆర్థికపరమైన లేక ఇతర హితమును పొందినచో; లేక

(ఇ) అతనిని తన పదవిలో కొనసాగించుట వలన ప్రజా హితమునకు భంగము కలిగించునట్లు తన హోదాను దుర్వినియోగపరచినచో; లేక

(ఎఫ్) అతని పదవీ కాలములో ఏదేని సమయంలో ఏదేని ఇతర ఉద్యోగమునందు నియోగింపబడినచో,

కేంద్ర ప్రభుత్వము ఉత్తర్వు ద్వారా ఛైర్-పర్సన్ లేక ఇతర సభ్యుడిని పదవి నుండి తొలగించవచ్చును.

(2) కేంద్ర ప్రభుత్వము ద్వారా ఈ విషయములో విహితపరచబడిన ప్రక్రియ ననుసరించి అతని నిరూపిత దుర్వ ర్తన లేక అసమర్థత కారణముపై పరిశీలన జరిపి ఆ సభ్యుడిని ఏదేని అట్టి కారణముపై తొలగించవలెనని తీర్మానించిన మీదట కేంద్ర ప్రభుత్వము యొక్క ఉత్తర్వు ద్వారా తప్ప, ఛైర్-పర్సన్ లేక ఎవరేని ఇతర సభ్యుడిని అతని పదవినుండి తొలగించరాదు.

(3) కేంద్ర ప్రభుత్వము, ఎవరేని సభ్యుడిపై ఉప-పరిచ్ఛేదము (2) క్రింద పరిశీలన ప్రారంభించబడిన లేక పెండింగులో ఉన్నపుడు, పరిశీలన యొక్క నివేదిక పొందిన మీదట కేంద్ర ప్రభుత్వము ఉత్తర్వులు జారీచేయునంత వరకు అతనిని తాత్కాలికముగా నిలుపుదల చేయవచ్చును.

ప్రాధికార సంస్థ యొక్క కార్యదర్శి, నిపుణులు, వృత్తిపరమైనవారు మరియు అధికారులు మరియు ఇతర ఉద్యోగుల నియామకము.

9.(1) ఈ చట్టము క్రింద తన కృత్యములను నిర్వ ర్తించుటకు కేంద్ర ప్రభుత్వము ఒక కార్యదర్శిని నియమించవచ్చును.

(2) ప్రాధికార సంస్థ ఈ చట్టము క్రింద దాని కృత్యములను సమర్థవంతముగా నిర్వ ర్తించుటకు అవసరమని భావించునట్టి అధికారులను మరియు ఇతర ఉద్యోగులను నియమించవచ్చును.

(3) ప్రాధికార సంస్థ యొక్క కార్యదర్శి మరియు అధికారులు మరియు ఇతర ఉద్యోగులకు చెల్లించవలసిన జీత, భత్యములు మరియు ఇతర సేవా నిబంధనలు, ష రతులు మరియు అట్టి అధికారుల, ఇతర ఉద్యోగుల సంఖ్య విహితపరచబడునట్లు ఉండవలెను.

(4) ప్రాధికార సంస్థ ఈ చట్టము క్రింద తన కృత్యములను నిర్వ ర్తించుటలో తనకు సహాయపడుటకు తాను ఆవశ్యకమని భావించు విధంగా విమానయానమునకు సంబంధించి ఆర్థికశాస్త్రము, న్యాయ, వ్యాపార లేదా అట్టి ఇతర అధ్యయన క్షేత్రములలో ప్రత్యేక పరిజ్ఞానం మరియు అనుభవం కలిగి ఉన్న నిపుణులు, చిత్తశుద్ధి, విశిష్ట సామర్థ్యం కలిగి ఉన్న వృత్తిపరమైన నిపుణులతో తాను అవసరమని భావించునట్టి సంఖ్యలో వినియమముల ద్వారా నిర్దిష్టపరచిన ప్రక్రియ ప్రకారం నియుక్తం చేయవచ్చును.

F-21

సమావేశములు.

10.(1) ప్రాధికార సంస్థ వినియమముల ద్వారా నిర్ధారించిన విధంగా అట్టి స్థలముల లోను మరియు అట్టి సమయములందును సమావేశము కావలెను. దాని సమావేశములందు (ఆ సమావేశములందున్న కోరముతోసహా) జరుపు కార్యకలాప నిర్వహణను గురించి ప్రక్రియా నియమావళిని పాటించవలెను.

(2) ఛైర్-పర్సన్ ప్రాధికార సంస్థ సమావేశమునకు అధ్యక్షత వహించవలెను మరియు ఏ కారణము వలననైనను ప్రాధికార సంస్థ సమావేశమునకు ఛైర్-పర్సన్ హాజరు కాలేకపోయిన యెడల, సమావేశమునందు హాజరయిన సభ్యులు తమలో నుండి ఎంపిక చేసుకొనబడిన ఎవరేని ఇతర సభ్యుడు సమావేశమునకు అధ్యక్షత వహించవలెను.

(3) ప్రాధికార సంస్థ యొక్క ఏదేని సమావేశము సమక్షమునకు వచ్చు అన్ని ప్రశ్నలు, అందు హాజరై మరియు ఓటు చేయు సభ్యుల మెజారిటీ ఓట్ల ద్వారా నిర్ణయించబడవలెను మరియు వోటింగులో ఓట్లు సమానముగా వచ్చిన సందర్భములో ఛైర్-పర్సన్ లేక అతని గైరుహాజరులో అధ్యక్షత వహించు సభ్యుడు రెండవ లేక నిర్ణాయక ఓటును కలిగివుండి, వినియోగించవలెను.

(4) ఉప-పరిచ్ఛేదము (1) లో ఇతర విధముగా నిబంధించిననే తప్ప, ప్రతి సభ్యుడు ఒక ఓటును కలిగియుండును.

అధిప్రమాణీకరణము.

11. ప్రాధికార సంస్థ యొక్క అన్ని ఉత్తర్వులు మరియు నిర్ణయములు, ప్రాధికార సంస్థ కార్యదర్శి లేక ఈ విషయములో ప్రాధికార సంస్థచే ప్రాధికారమీయబడిన ఎవరేని ఇతర అధికారి యొక్క సంతకములచే అధిప్రమాణీకరించబడవలెను.

ఖాళీలు మొదలైనవి ప్రాధికార సంస్థ యొక్క కార్యకలాపములు శాసనమాన్యత కోల్పోవరాదు..

12. ప్రాధికార సంస్థ యొక్క ఏ చర్యనుగాని లేక కార్యకలాపములనుగాని,-

(ఎ) ప్రాధికార సంస్థ సంఘటనలో ఏదేని ఖాళీ, లేక ఏదేని లోపము; లేక

(బి) ప్రాధికార సంస్థ యొక్క సభ్యునిగా వ్యవహరించు వ్యక్తి యొక్క నియామకములో ఏదేని లోపము; లేక

(సి) కేసు యొక్క గుణాగుణములపై ప్రభావితము కానట్టి రీతిలో ప్రాధికార సంస్థ యొక్క కార్యకలాపములలో ఏదేని క్రమరాహిత్యము ఉన్నదను కారణమాత్రముననే శాసనమాన్యత కోల్పోవరాదు.

## అధ్యాయము - III

## ప్రాధికార సంస్థ యొక్క అధికారములు మరియు కృత్యములు.

ప్రాధికార సంస్థ కృత్యములు.

13.(1) ప్రధాన విమానాశ్రయములకు సంబంధించి ప్రాధికార సంస్థ ఈ క్రింది కృత్యములను నిర్వ ర్తించవలెను, అవేవనగా:-

(ఎ) వైమానిక సేవలకై టారిఫ్‌ను నిర్ధారించుటకు ఈ క్రింది వాటిని పరిశీలనలోనికి తీసుకొనవలెను అవేవనగా,-

(i) ఖర్చుచేసిన మూలధన వ్యయము మరియు విమానాశ్రయ సౌకర్యములను మెరుగుపరచుటలో సకాలంలో పెట్టిన పెట్టుబడి;

(ii) సమకూర్చిన సేవ, దాని నాణ్యత మరియు ఇతర సంబంధిత సాధకములు;

(iii) కార్యదక్షతను మెరుగుపరచుటకైన ఖర్చు;

(iv) ప్రధాన విమానాశ్రయములను ఆర్థిక మరియు స్వయంభరణ శక్తితో నిర్వహణ;

(v) వైమానిక సేవలు కాకుండా ఇతర సేవల నుండి పొందిన ఆదాయము;

(vi) ఏదేని కరారు లేక అవగాహన జ్ఞాపన పత్రము లేక ఇతర విధముగా కేంద్ర ప్రభుత్వముచే ప్రతిపాదించబడిన రాయితీ;

(vii) ఈ చట్టము ప్రయోజనముల నిమిత్తము ఏదేని ఇతర సంబంధిత సాధకము:

అయితే, ఉప-ఖండములు (i) నుండి (vii)లో నిర్దిష్టపరచబడి పైన పేర్కొనిన అన్ని లేదా వాటిలో ఏవేని పరిశీలనలను దృష్టిలో ఉంచుకొని వేర్వేరు విమానాశ్రయములకు వేర్వేరు టారిఫ్ పద్ధతులను నిర్ధారించ వచ్చును.

(బి) ప్రధాన విమానాశ్రయములకు సంబంధించి అభివృద్ధి ఫీజు మొత్తమును నిర్ధారించుట;

1934లోని 22వది.

(సి) విమాన చట్టము, 1934 క్రింద చేయబడిన విమాన నియమములు, 1937 యొక్క 88వ నియమము క్రింద విధించదగిన ప్రయాణీకుల సేవా ఫీజు మొత్తమును నిర్ధారించుట;

(డి) కేంద్ర ప్రభుత్వము లేక దానిచే ఈ విషయములో ప్రాధికారమీయబడిన ఏదేని ప్రాధికార సంస్థచే నిర్దిష్టపరచబడు విధంగా సేవ యొక్క నాణ్యత, నిరంతరత మరియు విశ్వసనీయతకు సంబంధించి నిర్వహించు ప్రమాణాలను పర్యవేక్షించుట;

(ఇ) ఖండము (ఎ) క్రింద టారిఫ్ ను నిర్ధారించుటకు అవసరమైనట్టి సమాచారమును కోరుట;

(ఎఫ్) కేంద్ర ప్రభుత్వముచే అప్పగించబడు లేక ఈ చట్టపు నిబంధనలను అమలు చేయుటకు అవసరమయ్యే టారిఫ్ కు సంబంధించినట్టి ఇతర కృత్యముల నిర్వహణ.

(2) ప్రాధికార సంస్థ ఐదు సంవత్సరములకు ఒకసారి టారిఫ్ ను నిర్ధారించవలెను మరియు ప్రజాహితము దృష్ట్యా సముచితమని భావించిన యెడల అట్లు నిర్ధారించబడిన టారిఫ్ ను సదరు ఐదు సంవత్సరముల కాలావధిలో ఆయా సమయములందు సవరించ వచ్చును.

(3) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద దాని కృత్యములను నిర్వ ర్తించునపుడు ప్రాధికార సంస్థ భారతదేశ సార్వభౌమత మరియు అఖండత, రాజ్యము యొక్క భద్రత, విదేశీ రాజ్యములతో స్నేహపూర్వక సంబంధాలు, ప్రజా ఉత్తర్వు, సభ్యత లేక నైతికతల యొక్క హితమునకు విరుద్ధంగా వ్యవహరించరాదు.

(4) ప్రాధికార సంస్థ దాని అధికారములను వినియోగించునపుడు మరియు కృత్యములను నిర్వ ర్తించునపుడు ఇతర విషయాలతోపాటు,-

(ఎ) విమానాశ్రయములోని (స్టేక్ హోల్డర్లలందరిని) లబ్ధిదారులందరితోను తగువిధంగా సంప్రదింపులు జరుపుట ద్వారా;

(బి) లబ్ధిదారులందరిని (స్టేక్ హోల్డర్లందరిని) వారి విజ్ఞప్తులను ప్రాధికార సంస్థకు చేసుకొనుటకు అనుమతించుట ద్వారా; మరియు

(సి) ప్రాధికార సంస్థ యొక్క నిర్ణయములన్నింటిని పూర్తిగా ప్రమాణ పత్రము లుగా తయారుచేయుట ద్వారా మరియు విశదపరచుట ద్వారా

పారదర్శకత ఉండేటట్టు చూడవలెను.

సమాచారమును కోరుటకు, దర్యాప్తులు జరుపుటకు మొదలగు వాటికి ప్రాధికార సంస్థ అధికారములు.

14.(1) ప్రాధికార సంస్థ అట్లు చేయుట యుక్తమని భావించినపుడు, అది వ్రాత మూలకమైన ఉత్తర్వు ద్వారా-

(ఎ) సేవలనందించు వారి యొక్క కృత్యములకు సంబంధించి ప్రాధికార సంస్థకు దానియొక్క నిర్వ ర్తనను పొందుటకై ప్రాధికార సంస్థకు అవసరమైనట్టి సమాచారమును లేక వివరణను వ్రాతమూలకముగా పంపమని ఏ సమయములోనైనను ఏదేని సేవలనందించు వారిని కోరవచ్చును; లేక

(బి) ఏదేని సేవలనందించు వారి యొక్క వ్యవహారములకు సంబంధించి పరిశీలన జరుపుటకు ఒకరు లేక అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులను నియమించ వచ్చును; మరియు

(సి) ఏదేని సేవలనందించు వారి యొక్క అకౌంటు పుస్తకములను లేక ఇతర దస్తావేజులను తనిఖీ చేయుటకై దాని యొక్క ఎవరేని అధికారులను లేక ఉద్యోగులను ఆదేశించవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద సేవలనందించు వారి యొక్క వ్యవహారములకు సంబంధించి ఏదేని పరిశీలనను చేపట్టినపుడు-

(ఎ) అట్టి సేవలనందించు వారు ఒక ప్రభుత్వ శాఖ అయినచో, ప్రతి యొక్క ప్రభుత్వ శాఖ కార్యాలయము; లేక

(బి) అట్టి సేవలనందించు వారు ఒక కంపెనీ అయినచో, దాని ప్రతి యొక్క డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి; లేక

(సి) అట్టి సేవలనందించు వారు ఒక ఫర్మ్ అయినచో, దాని ప్రతియొక్క భాగస్వామి, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి; లేక

(డి) ఖండము (బి) లేక (సి)లలో పేర్కొనబడిన ఎవరేని వ్యక్తులతో వ్యాపార సరళిలో వ్యవహారములు కలిగియున్న ప్రతి ఇతర వ్యక్తి లేక వ్యక్తుల నికాయము,

తన అధీనములో లేక సంబంధిత అధికారములో లేక అజమాయిషీలోనున్న అకౌంటు పుస్తకములు లేక ఇతర దస్తావేజులన్నింటిని లేక అట్టి పరిశీలన దశను కలిగియున్న అంశ విషయమును పరిశీలన చేయుటకైన ప్రాధికార సంస్థ సమక్షంలో ఉంచుటకు బద్ధుడైయుండవలెను మరియు నిర్దిష్టపరచబడునట్టి సమయములో అవసరమైన ఏదేని అట్టి వివరణను లేక సందర్భానుసారము దానికి సంబంధించిన సమాచారమును ప్రాధికార సంస్థకు అందజేయవలెను.

(3) ప్రతియొక్క సేవలనందించు వారు విహితపరచబడునట్టి అక్కౌంటు పుస్తకములను లేక ఇతర దస్తావేజులను నిర్వహించవలెను.

(4) ప్రాధికార సంస్థ సేవలనందించు వారుల కృత్యముల నిర్వహణను పర్యవేక్షించుటకై, సేవలనందించు వారు సక్రమముగా పనిచేయుట కొరకుగాను తాను అవసరమని భావించునట్టి ఆదేశములను జారీచేయుటకు అధికారమును కలిగియుం డును.

కొన్ని ఆదేశములను జారీచేయుటకు ప్రాధికార సంస్థ అధికారము.

15. ప్రాధికార సంస్థ ఈ చట్టము క్రింద తన కృత్యములను నిర్వ ర్తించుట కొరకు ఆయా సమయములందు సేవలనందించు వారులకు తాను అవసరమని భావించునట్టి ఆదేశములను జారీచేయవచ్చును.

అభిగ్రహణము చేయు అధికారము. 1974లోని 2వది.

16. క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 యొక్క 100వ పరిచ్ఛేదములోని నిబంధనలకు అధ్యధీనమై అవి వర్తించునంత వరకు పరిశీలన సంబంధించిన విషయమున ఏదేని దస్తావేజు లభించవచ్చునని ప్రాధికారి నమ్ముటకు కారణమున్నచో ప్రాధికార సంస్థ లేక దానిచే ఈ విషయమున ప్రత్యేకముగా ప్రాధికార మొసగబడిన ఎవరేని ఇతర అధికారి, ఏదేని భవనము లేక ప్రదేశములో ప్రవేశించవచ్చును మరియు ఏదేని అట్టి దస్తావేజు లేక ఉదాహృతులను లేక వాటి ప్రతులను అభిగ్రహణము చేసుకొనవచ్చును.

F-22

## అధ్యాయము-IV
## అపిలేట్ ట్రిబ్యునలు

ిపిలేటు ట్రిబ్యునలు
ాపన.

17. కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ క్రింది వాటి కొరకు విమానాశ్రయముల ఆర్థిక క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ అపిలేటు ట్రిబ్యునలు అని పిలువబడు అపిలేటు ట్రిబ్యునలును ఈ క్రింది వాటి కొరకు స్థాపించవలెను, అవేవనగా:-

ఏదేని వివాదంపై న్యాయ నిర్ణయము కొరకు:

(ఎ)(i) ఇద్దరు లేక ఎక్కువ సేవలనందించు వారుల మధ్య;

(ii) సేవలనందించు వారు మరియు వినియోగదారుల బృందము మధ్య,

అయితే, అపిలేటు ట్రిబ్యునలు సముచితమని భావించినచో అట్టి వివాదమునకు సంబంధించిన ఏదేని విషయముపై ప్రాధికార సంస్థ యొక్క అభిప్రాయము పొందవచ్చును:

అయితే ఇంకనూ, ఈ ఖండములో నున్నదేదియూ,-

969లోని 54వది

(i) ఏకాధికారములు మరియు అవరోధక వ్యాపార వ్యవహారముల చట్టము, 1969 యొక్క 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద స్థాపించబడిన ఏకాధికారముల మరియు అవరోధక వ్యాపార వ్యవహారముల కమీషను యొక్క అధికారిత పరిధికి అధ్యధీనమై ఏకాధికారముల వ్యాపార వ్యవహారముల, అవరోధక వ్యాపార వ్యవహారము మరియు అనుచిత వ్యాపార వ్యవహారములకు సంబంధించిన;

986లోని 68వది.

(ii) వినియోగదారుల రక్షణ చట్టము, 1986 యొక్క 9వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన వినియోగదారుల వివాదముల నివారణ ఫోరము లేక వినియోగదారుల వివాదముల నివారణ కమీషను లేక జాతీయ వినియోగ దారుల వివాదముల నివారణ కమీషను సమక్షమున నిర్వహింపదగు వ్యక్తిగత వినియోగదారుని ఫిర్యాదుకు సంబంధించిన;

003లోని 12వది.

(iii) కాంపిటీషన్ చట్టము, 2002 యొక్క పరిధిలో ఉన్నటువంటి;

994లోని 55వది.

(iv) భారత విమానాశ్రయముల ప్రాధికార సంస్థ చట్టము, 1994 యొక్క 28-కే పరిచ్ఛేదము క్రింద అపీలు చేయదగిన తొలగింపు ఉత్తర్వుకు సంబంధించిన, విషయములకు వర్తించదు.

(బి) ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థ యొక్క ఏదేని ఆదేశము, నిర్ణయము లేక ఉత్తర్వుపై అపీలును ఆకర్ణించవలెను మరియు పరిష్కరించవలెను.

ివాదముల పరిష్కారము
ుకు మరియు అపీళ్లకు
అపిలేటు ట్రిబ్యునలుకు
రఖాస్తు చేసుకొనుట.

18.(1) 17వ పరిచ్ఛేదపు ఖండము (ఎ)లో నిర్దిష్టపరచబడినట్లుగా ఏదేని వివాధమును న్యాయనిర్ణయము చేయుటకై కేంద్ర ప్రభుత్వము లేక ఒక రాజ్య ప్రభుత్వము లేక ఒక స్థానిక ప్రాధికార సంస్థ లేక ఎవరేని వ్యక్తి అపిలేటు ట్రిబ్యునలుకు దరఖాస్తు చేసుకొనవచ్చును.

(2) ప్రాధికార సంస్థ చేసిన ఏదేని ఆదేశము, నిర్ణయము లేక ఉత్తర్వుచే వ్యధితులైన కేంద్రప్రభుత్వము, లేక ఒక రాజ్య ప్రభుత్వము లేక ఒక స్థానిక ప్రాధికార సంస్థ లేక ఎవరేని వ్యక్తి అపిలేటు ట్రిబ్యునలుకు అపీలు చేసుకొనవచ్చును.

(3) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ప్రతి అపీలు, ప్రాధికార సంస్థ చేసిన ఆదేశము లేక ఉత్తర్వు లేక నిర్ణయము యొక్క ప్రతిని కేంద్ర ప్రభుత్వము లేక రాజ్య ప్రభుత్వము లేక స్థానిక ప్రాధికార సంస్థ లేక వ్యధితుడైన వ్యక్తి అందుకొనబడిన తేదీ నుండి ముప్పది దినముల కాలావధి లోపుగా దాఖలుచేయవలెను, అది అట్టి ప్రరూపములో మరియు అట్టి రీతిలో సరిచూడబడవలెను మరియు విహితపరచబడినట్టి ఫీజుతో కూడియుండవలెను:

అయితే, సదరు కాలావధి లోపుగా దాఖలుచేయలేకపోవుటకు తగిన కారణమున్నదని తాను సంతృప్తి చెందిన యెడల, అపిలేటు ట్రిబ్యునలు సదరు ముప్పది దినముల కాలావధి ముగిసిన పిమ్మట వేయబడిన ఏదేని అపీలును స్వీకరించవచ్చును.

(4) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద దరఖాస్తును లేక ఉప-పరిచ్ఛేదము (2) క్రింద అపీలును అందుకొనిన మీదట, అపిలేటు ట్రిబ్యునలు, వివాదము లేక అపీలుపై కక్షిదారులకు ఆకర్ణించుటకు అవకాశమును ఇచ్చిన తరువాత, వాటిపై తాను సబబని భావించునట్టి ఉత్తర్వులను జారీచేయవలెను.

(5) అపిలేటు ట్రిబ్యునలు, తనచే జారీచేయబడిన ప్రతి ఉత్తర్వు యొక్క ప్రతిని వివాదము లేక అపీలు కక్షిదారులకు మరియు సందర్భానుసారముగా ప్రాధికార సంస్థకు పంపవలెను.

(6) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద దాఖలు చేయబడిన దరఖాస్తు లేక ఉప-పరిచ్ఛేదము (2) క్రింద వేయబడిన అపీలును దానిచే సాధ్యమైనంత శీఘ్రముగా నిర్వహించబడవలెను మరియు దరఖాస్తు లేక సందర్భానుసారముగా అపీలు అందిన తేదీ నుండి తొంబది దినములలోగా అంతిమముగా ఆ దరఖాస్తు లేక అపీలును పరిష్కరించుటకు ప్రయత్నించవలెను:

అయితే, అట్టి ఏదేని దరఖాస్తు లేక అపీలును సదరు తొంబది దినముల కాలావధిలో పరిష్కరించలేక పోయినపుడు, దరఖాస్తు లేక అపీలును పరిష్కరించలేనందుకైన కారణములను అపిలేటు ట్రిబ్యునలు వ్రాతపూర్వకముగా నమోదు చేయవలెను.

(7) అపిలేటు ట్రిబ్యునలు, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఏదేని దరఖాస్తులో చేయబడిన ఏదేని వివాదము లేక ఉప-పరిచ్ఛేదము (2) క్రింద దాఖలు చేయబడిన అపీలులో నిర్దేశించబడిన ప్రాధికార సంస్థ యొక్క ఏదేని ఆదేశము లేక ఉత్తర్వు లేక నిర్ణయము యొక్క శాసనబద్ధత లేక ఔచిత్యమును లేక యదార్థతను పరిశీలించు ప్రయోజనము నిమిత్తము, తనంతట తానుగా లేక ఇతర విధముగా అట్టి దరఖాస్తు లేక అపీలును

పరిష్కరించుటకైన సంబంధిత రికార్డులను తెప్పించుకొనవచ్చును మరియు తాను సబబని భావించునట్టి ఉత్తర్వులను చేయవచ్చును.

అపిలేటు ట్రిబ్యునలు సంరచన.

19.(1) అపిలేటు ట్రిబ్యునలు ఒక ఛైర్-పర్సన్ మరియు ఇద్దరు కంటే ఎక్కువ కానట్టి సంఖ్యలో సభ్యులను కలిగియుండవలెను మరియు వీరిని కేంద్రప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నియమించవలెను:

అయితే, తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము క్రింద స్థాపించబడిన ఏదేని ఇతర ట్రిబ్యునలులోని పదవిలోనున్నట్టి ఛైర్-పర్సన్ లేక సభ్యుడు ఆ ట్రిబ్యునలు యొక్క ఛైర్-పర్సన్ లేక సభ్యునిగా ఉండుటకు అదనముగా, ఈ చట్టము క్రింది అపిలేటు ట్రిబ్యునలుకు ఛైర్-పర్సన్ గాను లేక సందర్భానుసారము సభ్యునిగాను నియమించబడ వచ్చును.

(2) కేంద్ర ప్రభుత్వము సర్వోన్నత న్యాయస్థానపు ప్రధాన న్యాయాధీశునితో లేక అతని నామనిర్దేశునితో సంప్రదించిన మీదట అపిలేటు ట్రిబ్యునలు యొక్క ఛైర్-పర్సన్ మరియు సభ్యులను ఎంపిక చేయవలెను.

ఛైర్-పర్సన్ మరియు సభ్యులుగా నియమించ బడుటకు అర్హతలు.

20. ఒక వ్యక్తి,-

(ఎ) ఛైర్-పర్సన్ విషయములో, సర్వోన్నత న్యాయస్థానపు న్యాయాధీశునిగాను లేక ఉన్నత న్యాయస్థానపు ముఖ్య న్యాయమూర్తిగా ఉండిన లేక ఉండియుండిననేగాని;

(బి) సభ్యుని విషయములో, భారత ప్రభుత్వములోని కార్యదర్శి హోదాలోగాని లేదా కేంద్ర ప్రభుత్వము లేదా రాజ్య ప్రభుత్వములోని ఏదేని సమాన పదవిలో విమానయానము, లేక ఆర్థిక శాస్త్రము లేక న్యాయశాస్త్ర వ్యవహారములను నిర్వర్తించు మంత్రిత్వ శాఖ లేక శాఖలలో లేదా ఏదేని సమాన హోదాగల పదవిలో మొత్తం రెండు సంవత్సరములకు తక్కువగాని కాలావధికి పనిచేసి యుండిన లేదా విమానయాన లేక ఆర్థిక లేక న్యాయశాస్త్ర రంగములలో నిష్ణాతుడైన వ్యక్తియై ఉండిననేగాని,

అపిలేటు ట్రిబ్యునలుకు ఛైర్-పర్సన్ లేక సభ్యునిగా నియమించబడుటకు అర్హుడుకాడు.

పదవీకాలావధి.

21. అపిలేటు ట్రిబ్యునలు యొక్క ఛైర్-పర్సన్ మరియు ప్రతి ఇతర సభ్యుడు తాను పదవిని చేపట్టినప్పటి తేదీనుండి మూడు సంవత్సరములకు మించనట్టి కాలావధికి పదవి యందు ఉండెదరు:

అయితే,

(ఎ) ఛైర్-పర్సన్ విషయములో డెబ్బది సంవత్సరముల వయస్సు;

(బి) ఏదేని ఇతర సభ్యుని విషయములో అరువది-అయిదు సంవత్సరముల వయస్సు,

వచ్చిన మీదట అతను ఛైర్-పర్సన్ గాను లేక ఇతర సభ్యునిగాను పదవిలో కొనసాగరాదు.

సేవా నిబంధనలు మరియు షరతులు.

22. అపిలేట్ ట్రిబ్యునలు యొక్క ఛైర్-పర్సన్ మరియు ఇతర సభ్యులకు చెల్లింపబడు జీతభత్యములు మరియు ఇతర సేవా నిబంధనలు మరియు షరతులు విహితపరచబడి నట్లుండవలెను:

అయితే, అపిలేట్ ట్రిబ్యునలు యొక్క ఛైర్-పర్సన్ లేక సభ్యుని జీతభత్యములైనను, ఇతర సేవా నిబంధనలు మరియు షరతులైనను వారి నియామకము తరువాత వారికి అననుకూలముగా మార్చరాదు.

ఖాళీలు.

23. తాత్కాలిక గైరుహాజరు కానట్టి ఇతర కారణము వలన అపిలేటు ట్రిబ్యునలు యొక్క ఛైర్-పర్సన్ లేక సభ్యుని పదవిలో ఏదేని ఖాళీ ఏర్పడినచో, కేంద్రప్రభుత్వము ఈ చట్టము క్రింద ఖాళీని భర్తీ చేయుటకైన నిబంధనల ననుసరించి వేరొక వ్యక్తిని నియమించ వలెను మరియు ఆ ఖాళీని భర్తీ చేసినప్పటి దశ నుండి అపిలేటు ట్రిబ్యునలు సమక్షములో కార్యవ్యవహారములను కొనసాగించవచ్చును.

తొలగింపు మరియు రాజీనామా.

24.(1) కేంద్ర ప్రభుత్వము, అపిలేటు ట్రిబ్యునలు ఛైర్-పర్సన్ ను లేక ఎవరేని సభ్యుడిని అతను,-

(ఎ) దివాళాదారునిగా న్యాయనిర్ణయము చేయబడినచో; లేక

(బి) కేంద్ర ప్రభుత్వ అభిప్రాయములో నీతిబాహ్యతతో కూడిన అపరాధమునకు దోషస్థాపితుడైనచో; లేక

(సి) ఛైర్-పర్సన్ లేక సభ్యునిగా వ్యవహరించుటకు శారీరకముగా లేక మానసికముగా అతడు అసమర్థుడైనచో; లేక

(డి) ఛైర్-పర్సన్ లేక సభ్యునిగా తన కృత్యములకు భంగపరచు విధముగా అట్టి ఆర్థికపరమైన లేక ఇతర హితములను పొందినచో; లేక

(ఇ) అతనిని పదవిలో కొనసాగించుట వలన ప్రజాహితమునకు భంగకరము కలిగించునంతగా పదవిని దుర్వినియోగపరచినచో,

అతనిని పదవినుండి తొలగించవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమియున్నప్పటికినీ, కేంద్ర ప్రభుత్వముచే ఈ విషయములో సర్వోన్నత న్యాయస్థానమునకు నిర్దేశింపబడిన మీదట, ఈ విషయములో నిర్దిష్టపరచబడునట్టి ప్రక్రియననుసరించి దానిచే పరిశీలన జరుపబడి ఛైర్-పర్సన్ లేక సభ్యుడిని తొలగించుటకైనట్టి కారణములను నివేదించిననే తప్ప, ఆ ఉప-పరిచ్ఛేదపు ఖండము (డి) లేక ఖండము (ఇ)లలో నిర్దిష్టపరచబడిన కారణముపై ఛైర్-పర్సన్ లేక సభ్యుడు అతని పదవి నుండి తొలగించబడరాదు.

F-23

(3) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద సర్వోన్నత న్యాయస్థానమునకు నిర్దేశము చేయబడిన వారికి సంబంధించి, అట్టి నిర్దేశముపై సర్వోన్నత న్యాయస్థానము నుండి నివేదిక అందిన మీదట, కేంద్రప్రభుత్వము దానిపై ఉత్తర్వును జారీచేయునంతవరకు, కేంద్రప్రభుత్వము అపిలేటు ట్రిబ్యునలు ఛైర్-పర్సన్ లేక సభ్యుడిని పదవి నుండి తాత్కాలికముగా నిలుపుదల చేయవచ్చును.

అపిలేటు ట్రిబ్యునలు సిబ్బంది.

25.(1) కేంద్ర ప్రభుత్వము తాను సబబని భావించునట్టి అధికారులను మరియు ఉద్యోగులను అపిలేటు ట్రిబ్యునలునకు సమకూర్చవలెను.

(2) అపిలేటు ట్రిబ్యునలు యొక్క అధికారులు మరియు ఉద్యోగులు దాని ఛైర్-పర్సన్ యొక్క సాధారణ పర్యవేక్షణలో వారి కృత్యములను నిర్వర్తించవలెను.

(3) అపిలేటు ట్రిబ్యునలు యొక్క అధికారులు మరియు ఉద్యోగుల జీత, భత్యములు మరియు ఇతర సేవా షరతులు విహితపరచబడునట్లుండును.

అధిక సంఖ్యాకులచే నిర్ణయము తీసుకొనుట.

26. ఏదేని విషయముపై ఛైర్-పర్సన్ లేక ఇతర సభ్యులు విబేధించినపుడు, అట్టి విషయమును అధిక సంఖ్యాకుల అభిప్రాయమునసరించి నిర్ణయించబడవలెను.

సభ్యులు మొదలగువారు పబ్లిక్ సేవకులుగా ఉండుట.
1860లోని 45వది.

27. అపిలేటు ట్రిబ్యునలు యొక్క ఛైర్-పర్సన్, సభ్యులు మరియు ఇతర అధికారులు మరియు ఉద్యోగులు భారత శిక్షా స్మృతి యొక్క 21వ పరిచ్ఛేదపు అర్థములో పబ్లిక్ సేవకులుగా భావింపబడవలెను.

సివిలు న్యాయస్థానము అధికారితా పరిధి కలిగియుండకుండుట..

28. ఈ చట్టముచే లేక దాని క్రింద నిర్ధారించుటకు అపిలేట్ ట్రిబ్యునలుకు అధికారమీయబడిన ఏదేని విషయమునకు సంబంధించి ఏదేని దావా లేక ప్రొసీడింగును స్వీకరించుటకు సివిలు న్యాయస్థానమునకు అధికారితా పరిధి ఉండదు మరియు ఈ చట్టముచే లేక దానిక్రింద ఒసగబడిన ఏదేని అధికారమును పురస్కరించుకొని తీసుకొనిన లేక తీసుకొనబోవు ఏదేని చర్యకు సంబంధించి ఏదేని న్యాయస్థానము లేక ఇతర ప్రాధికారము ద్వారా ఎటువంటి వ్యాదేశము మంజూరుచేయబడరాదు.

అపిలేట్ ట్రిబ్యునలు ప్రక్రియ మరియు అధికారములు.
1908లోని 5వది.

29.(1) సివిలు ప్రక్రియా స్మృతి, 1908 ద్వారా పొందుపరచబడిన ప్రక్రియకు అపిలేటు ట్రిబ్యునలు బద్ధమైయుండదు, అయితే సహజసిద్ధ న్యాయసూత్రములచే మార్గ దర్శకత్వము చేయబడవలెను మరియు, ఈ చట్టము క్రింది ఇతర నిబంధనలకు అధ్యధీనమై అపిలేట్ ట్రిబ్యునలు తన స్వంత ప్రక్రియనుక్రమబద్ధము చేసుకొను అధికారములను కలిగియుండును.

(2) ఈ క్రింది విషయములకు సంబంధించి ఈ చట్టము క్రింద తన కృత్యములను నిర్వర్తించుటకై అపిలేట్ ట్రిబ్యునలు ఒక దావాను విచారణ చేయునపుడు సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింది ఒక సివిలు న్యాయస్థానములో నిహితమైయుండు అవే అధికారములను కలిగియుండును, అవేవనగా,-

1908లోని 5వది.

(ఎ) ఎవరేని వ్యక్తిని సమను చేసి మరియు హాజరుపరచి అతనిచే ప్రమాణము చేయించి పరీక్షించుట;

(బి) దస్తావేజులను వెల్లడించి దాఖలుపరచమని కోరుట;

(సి) అఫిడవిట్లపై సాక్ష్యమును స్వీకరించుట;

1872లోని 1వది. (డి) భారత సాక్ష్య చట్టము, 1872 యొక్క 123 మరియు 124వ పరిచ్ఛేదముల లోని నిబంధనలకు అధ్యధీనమై, ఏదేని కార్యాలయము నుండి ఏదేని పబ్లికు రికార్డును లేక దస్తావేజును లేక అట్టి రికార్డు లేక దస్తావేజు నకలును అభ్యర్థించుట;

(ఇ) సాక్షులను మరియు దస్తావేజులను పరీక్షించుటకై కమీషనులను నియమించుట;

(ఎఫ్) దాని నిర్ణయములను పునర్విలోకనము చేయుట;

(జి) గైర్హాజరువలన లేక ఏకపక్ష నిర్ణయముతో దరఖాస్తును కొట్టివేయుట;

(హెచ్) ఏదేని దరఖాస్తును గైర్హాజరు వలన కొట్టివేసిన ఏదేని ఉత్తర్వు లేదా ఏకపక్షంగా దానిచే జారీచేయబడిన ఏదేని ఉత్తర్వును త్రోసిపుచ్చుట;

(ఐ) విహితపరచబడు ఏదేని ఇతర విషయము.

1860లో 45వది

1974లో 2వది.

(3) భారత శిక్షాస్మృతి యొక్క 193 మరియు 228వ పరిచ్ఛేదముల అర్థములోను మరియు 196వ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము అపిలేటు ట్రిబ్యునలు సమక్షమున ఉన్న ప్రతియొక ప్రొసీడింగు న్యాయిక ప్రొసీడింగుగాను మరియు క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 యొక్క అధ్యాయము-XXVI మరియు 195వ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము అపిలేటు ట్రిబ్యునలు సివిలు న్యాయస్థానముగాను భావింపబడును.

శాసనబద్ధ ప్రాతినిధ్యము పొందు హక్కు.

30. అపిలేటు ట్రిబ్యునలు సమక్షంలో తన కేసును సమర్పించుట కొరకు దరఖాస్తుదారు లేక అపీలుదారు వ్యక్తిగతముగా హాజరుకావచ్చును లేక ఒకరు లేక అంత కంటే ఎక్కువ మంది ఛార్టర్డు అకౌంటెంట్లు లేక కంపెనీ కార్యదర్శులు లేక కాస్ట్అకౌంటెంట్లు లేక న్యాయవాదులు లేక ఎవరేని ఇతర అధికారులకు ప్రాధికారమునొసగవచ్చును.

విశదీకరణ:- ఈ పరిచ్ఛేదపు ప్రయోజనము నిమిత్తము,-

1949లోని 38వది (ఎ) "ఛార్టర్డ్ అకౌంటెంట్" అనగా ఛార్టర్డ్ అకౌంటెంట్ల చట్టము, 1949 యొక్క 2వ పరిచ్ఛేదపు (1)వ ఉప-పరిచ్ఛేదములోని ఖండము (బి)లో నిర్వచించ బడిన మరియు ఆ చట్టపు 6వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రాక్టీసు చేయుటకు ధృవీకరణ పత్రమును పొందిన ఛార్టర్డ్ అకౌంటెంట్ అని అర్థము.

1980లోని 56వది.

(బి) "కంపెనీ కార్యదర్శి" అనగా కంపెనీ కార్యదర్శుల చట్టము, 1980 యొక్క 2వ పరిచ్ఛేదపు (1)వ ఉప-పరిచ్ఛేదములోని ఖండము (సి) లో నిర్వచించ బడిన మరియు ఆ చట్టపు 6వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రాక్టీసు చేయుటకు ధృవీకరణ పత్రమును పొందిన కంపెనీ కార్యదర్శి అని అర్థము.

1959లోని 23వది.

(సి) "కాస్ట్ అకౌంటెంట్" అనగా కాస్ట్ మరియు వర్క్స్ అకౌంటెంట్ల చట్టము, 1959 యొక్క 2వ పరిచ్ఛేదపు (1)వ ఉప-పరిచ్ఛేదములోని ఖండము (బి)లో నిర్వచించబడిన మరియు ఆ చట్టపు 6వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రాక్టీసు చేయుటకు ధృవీకరణ పత్రమును పొందిన కాస్ట్ అకౌంటెంట్ అని అర్థము.

(డి) "న్యాయవాది" అనగా అడ్వకేటు, వకీలు లేక ఏదేని ఉన్నత న్యాయస్థానపు అటార్నీ అని అర్థము మరియు ఇందులో ప్రాక్టీసు చేయుచున్న ప్లీడరు కూడా చేరియుండును.

సర్వోన్నత న్యాయ స్థానమునకు అపీలు.

1908లో 5వది.

31.(1) సివిలు ప్రక్రియా స్మృతి, 1908 లేక ఏదేని ఇతర శాసనములో ఏమియున్నప్పటికిని, వ్యాజ్యకాలీన ఉత్తర్వు కానట్టి అపిలేటు ట్రిబ్యునలు యొక్క ఏదేని ఉత్తర్వుపై సదరు స్మృతి యొక్క 100వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచబడిన ఒకటి లేక అంతకంటే ఎక్కువ కారణముల మీద సర్వోన్నత న్యాయస్థానములో అపీలు చేయవచ్చును.

(2) పక్షకారుల యొక్క అంగీకారముతో అపిలేటు ట్రిబ్యునలుచే చేయబడిన ఏదేని నిర్ణయము లేక ఉత్తర్వుపై ఎటువంటి అపీలు ఉండదు.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద ప్రతి అపీలును, అపీలు చేయదలచిన నిర్ణయము లేక ఉత్తర్వు తేదీ నుండి తొంబది దినములలోపల దాఖలుచేయవలెను:

అయితే, గడువులోగా అపీలుదారుడు తగిన కారణముచే అపీలు దాఖలు చేయుట నుండి నివారించబడినాడని సర్వోన్నత న్యాయస్థానము సంతృప్తి చెందిన యెడల, సదరు తొంబది దినముల కాలావధి ముగిసిన మీదట అది అపీలును స్వీకరించవచ్చును.

అపిలేటు ట్రిబ్యునలుచే జారీచేయబడిన ఉత్తర్వులను డిక్రీవలె అమలుపరచబడవలెను.

32.(1) ఈ చట్టము క్రింద అపిలేటు ట్రిబ్యునలుచే జారీచేయబడిన ఉత్తర్వు, సివిలు న్యాయస్థానపు డిక్రీ వలె అపిలేట్ ట్రిబ్యునలుచే అమలుపరచదగినదై యుండును మరియు ఈ ప్రయోజనము నిమిత్తము సివిలు న్యాయస్థానమునకు గల అధికారములన్నింటిని అపిలేటు ట్రిబ్యునలు కలిగియుండును.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమియున్నప్పటికిని, అపిలేట్ ట్రిబ్యునలు తనచే చేయబడిన ఏదేని ఉత్తర్వును స్థానిక అధికారితా పరిధి కలిగిన సివిలు న్యాయస్థానమునకు పంపవచ్చును మరియు అట్టి సివిలు న్యాయస్థానము తనచే డిక్రీ చేయబడినట్లుగా ఆ ఉత్తర్వును అమలుపరచవలెను.

## అధ్యాయము-V

## ఆర్థిక, లెక్కలు మరియు ఆడిటు.

బడ్జెటు.

33. ప్రాధికార సంస్థ ప్రతి ఆర్థిక సంవత్సరములో ప్రాధికార సంస్థ యొక్క అంచనావేయబడిన రాబడులను మరియు వ్యయమును తదుపరి ఆర్థిక సంవత్సరమునకు దాని బడ్జెటును చూపుచూ విహితపరచబడినట్టి ప్రరూపము మరియు అట్టి సమయములో తయారు చేయవలెను మరియు దానిని సమాచారము కొరకు కేంద్ర ప్రభుత్వమునకు పంపవలెను.

కేంద్ర ప్రభుత్వము ద్వారా అనుదానములు.

34. ఛైర్-పర్సన్ మరియు ఇతర సభ్యులకు చెల్లించవలసిన జీతభత్యములకు మరియు ప్రాధికార సంస్థ యొక్క అధికారులు మరియు ఇతర ఉద్యోగులకు సంబంధించిన జీత భత్యములు మరియు పింఛనుతో సహా పరిపాలనా ఖర్చులకు అవసరమైన డబ్బు మొత్తమును కేంద్ర ప్రభుత్వము ఈ విషయములో శాసనము ద్వారా పార్లమెంటుచే చేయబడిన సముచిత వినియోజనము తరువాత ప్రాధికార సంస్థకు అనుదానములు చేయవచ్చును.

వార్షిక లెక్కల వివరణ.

35.(1) ప్రాధికార సంస్థ సరియైన లెక్కలను మరియు సంబంధిత రికార్డులను నిర్వహించవలెను మరియు భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలుతో సంప్రదించిన మీదట కేంద్ర ప్రభుత్వముచే విహితపరచబడునట్టి ప్రరూపములో లెక్కల వార్షిక వివరణను తయారుచేయవలెను.

(2) ప్రాధికార సంస్థ యొక్క లెక్కలు భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలుచే నిర్దిష్టపరచు అంతరావధులలో ఆయనచే ఆడిటు చేయబడవలెను.

(3) ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థ యొక్క లెక్కల ఆడిటు విషయమునకు సంబంధించి కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు లేక ఆయనచే నియమించబడిన ఎవరేని వ్యక్తి ప్రభుత్వ లెక్కలకు సంబంధించి సాధారణముగా భారత కంప్ట్రోలరు మరియు ఆడిటర్ జనరలుగా ఆడిట్ విషయంలో కలిగివుండు హక్కులు, విశేషాధికాగములు, మరియు ప్రాధికారముల వలె వాటినే కలిగియుండును మరియు ప్రత్యేకించి పుస్తకములు, లెక్కలు, సంబంధిత ఓచర్లు మరియు ఇతర దస్తావేజులు మరియు పత్రములను దాఖలు పరచమని కోరుటకు మరియు ప్రాధికార సంస్థ యొక్క ఏదేని కార్యాలయములను తనిఖీచేయుటకు హక్కుకలిగియుండును.

F-24

(4) భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరల్ లేక ఈ విషయములో ఆయనచే నియమించబడిన ఎవరేని ఇతర వ్యక్తిచే ధృవీకరించబడిన ప్రాధికార సంస్థ యొక్క లెక్కలను, దానిపై ఆడిటరు నివేదికతో పాటుగా ప్రతి సంవత్సరము కేంద్ర ప్రభుత్వమునకు పంపవలెను మరియు కేంద్ర ప్రభుత్వము దానిని పార్లమెంటు ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను.

రిటర్నులు మొదలగు వాటిని కేంద్ర ప్రభుత్వ మునకు అందజేయుట.

36.(1) కేంద్ర ప్రభుత్వము ఆయా సమయములందు ప్రాధికార సంస్థ అధికారితా పరిధి క్రింద ఏదేని విషయమునకు సంబంధించి కోరునట్టి రిటర్నులను, వివరణలను మరియు వివరములను లేక కేంద్ర ప్రభుత్వము ఆదేశించునట్టి సమయములో, విహితపరచ బడినట్టి ప్రరూపము మరియు రీతిలో ప్రాధికార సంస్థ కేంద్ర ప్రభుత్వము నకు అందజేయవలెను.

(2) ప్రాధికార సంస్థ ప్రతి సంవత్సరమునకు ఒకసారి గత సంవత్సరములోని తన కార్యకలాపములను సంక్షిప్తముగా ఇస్తూ వార్షిక నివేదికను విహితపరచబడునట్టి ప్రరూపము మరియు అట్టి సమయములో తయారుచేయవలెను మరియు నివేదిక ప్రతులను కేంద్ర ప్రభుత్వమునకు అందజేయవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద తీసుకొనబడిన నివేదిక ప్రతిని, దానిని తీసుకొనిన వెంటనే కేంద్ర ప్రభుత్వముచే పార్లమెంటు ఉభయసదనముల సమక్షమున ఉంచవలెను.

## అధ్యాయము - VI

## అపరాధములు మరియు పెనాల్టీలు

అపిలేట్ ట్రిబ్యునలు యొక్క ఉత్తర్వులను పాటించుటలో బుద్ధి పూర్వకముగా విఫల మైనందుకు పెనాల్టీ.

37. అపిలేట్ ట్రిబ్యునలు యొక్క ఉత్తర్వును పాటించుటలో బుద్ధిపూర్వకముగా విఫలుడైన ఎవరేని వ్యక్తి ఒక లక్ష రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను, రెండవ లేక తదుపరి అపరాధము విషయములో రెండు లక్షల రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను, మరియు కొనసాగుచున్న ఉల్లంఘన విషయంలో అట్టి వ్యతిక్రమణ కొనసాగుచున్న కాలములోని ప్రతి దినమునకు రెండు లక్షల రూపాయల వరకు విస్తరించగల అదనపు జరిమానాతోను శిక్షింపబడదగియుండును.

ఈ చట్టము క్రింది ఉత్తర్వులు మరియు ఆదేశములను పాటించనందుకు శిక్ష.

38. ఈ చట్టము క్రింది ఏదేని ఉత్తర్వు లేక ఇవ్వబడిన ఆదేశమును పాటించుటలో విఫలము చెందిన లేక ఈ చట్టము క్రింది నిబంధనలు లేక దానిక్రింద చేయబడిన ఏవేని నియమములు లేక వినియమములను ఉల్లంఘించు లేక ఉల్లంఘించుటకు ప్రయత్నించు లేక ఉల్లంఘించుటకు దుష్ప్రేరణ చేయు వారెవరైనను ఒక లక్ష రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను, రెండవ లేక తదుపరి అపరాధము విషయములో రెండులక్షల

రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను మరియు కొనసాగుచున్న ఉల్లంఘనకు అట్టి వ్యతిక్రమణ కొనసాగుచున్న కాలములోని ప్రతి దినమునకు నాలుగు వేల రూపాయల వరకు విస్తరించగల అదనపు జరిమానాతోను శిక్షింపబడదగియుండును.

ప్రాధికార సంస్థ లేక అపిలేట్ ట్రిబ్యునలు యొక్క ఉత్తర్వును పాటించనందుకు శిక్ష.

39. ఎవరేని వ్యక్తి ప్రాధికార సంస్థ యొక్క లేక అధ్యాయము-IV క్రింద జారీ చేయబడిన అపిలేట్ ట్రిబ్యునలు యొక్క ఉత్తర్వును పాటించుటలో బుద్ధిపూర్వకముగా విఫలుడైనచో, అతడు ఒక లక్ష రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను మరియు రెండవ లేక తదుపరి అపరాధము విషయములో రెండు లక్షల రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను మరియు కొనసాగిస్తున్న వైఫల్యమునకు అట్టి వైఫల్యము కొనసాగుచున్న కాలములోని ప్రతి దినమునకు నాలుగు వేల రూపాయల వరకు విస్తరించగల అదనపు జరిమానాతోను శిక్షింపబడదగియుండును.

కంపెనీలచే అపరాధములు.

40.(1) ఈ చట్టము క్రింద ఏదేని అపరాధమును ఒక కంపెనీ చేసియుండిన యెడల, ఆ అపరాధము జరిగినపుడు, ఆ కంపెనీ వ్యాపార నిర్వహణకు ఇన్-ఛార్జిగా ఉండి మరియు బాధ్యత వహించిన ప్రతియొక వ్యక్తియు మరియు కంపెనీయు ఆ అపరాధము చేసినట్లు భావించవలెను మరియు తదనుసారముగా చర్యలు జరుపబడి మరియు శిక్షింపబడుటకు లోను కావలెను:

అయితే, అట్టి ఎవరేని వ్యక్తి తనకు తెలియకుండా అపరాధము జరిగినదనిగాని లేక అట్టి అపరాధ నివారణకై తగుజాగ్రత్త అంతయు తాను తీసికొన్నట్లుగాని రుజువు చేసినచో, ఈ ఉప-పరిచ్ఛేదములో నున్నదేదియు అతనిని ఈ చట్టములో నిబంధించిన ఏ శిక్షకును పాత్రుని చేయదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమియున్నప్పటికినీ, ఈ పరిచ్ఛేదము క్రింద ఏదేని అపరాధము ఒక కంపెనీ చేసియుండి, ఆ అపరాధము ఆ కంపెనీ యొక్క ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి యొక్క సమ్మతితో లేక మౌనానుకూల-తతో ఏదేని నిర్లక్ష్యము వలన జరిగినదని ఆపాదించదగిన యెడల, అట్టి డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి కూడ ఆ అపరాధము చేసినట్లు భావించవలెను, తదనుసారముగా చర్యలు జరుపబడి మరియు శిక్షింపబడుటకు పాత్రుడగును.

విశదీకరణ:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము,-

(ఎ) "కంపెనీ" అనగా ఏదేని నిగమ నికాయము అని అర్థము. ఈ పదపరిధిలో ఫర్మ్ లేక వైయక్తిక ఇతర అనోసియేషను చేరియుండును మరియు

(బి) "డైరెక్టరు" అనగా కంపెనీలో పూర్తికాలిక డైరెక్టరు అని అర్థము. మరియు ఫర్మ్‌కు సంబంధించి ఆ ఫర్మ్‌లో భాగస్వామి అని అర్థము.

ప్రభుత్వ శాఖలచే అపరాధములు.

41.(1) ఈ చట్టము క్రింద ఏదేని అపరాధమును ఏదేని ప్రభుత్వ శాఖ లేక దాని యొక్క ఏదేని అధీనస్థ సంస్థ చేసియుండిన యెడల, అట్టి అపరాధము తనకు తెలియకుండా జరిగినదనిగాని, అట్టి అపరాధము జరుగకుండా నివారించుటకు తాను తగు జాగ్రత్తలన్నియు తీసుకున్నట్లుగాని నిరూపించిననే తప్ప శాఖాధిపతి లేక దాని యొక్క అధీనస్థ సంస్థలు ఆ అపరాధమును చేసినట్లు భావించవలెను మరియు తదనుసా రముగా చర్యలు జరుపబడి మరియు శిక్షింపబడుటకు లోనుకావలెను;

(2) ఉప-పరిచ్ఛేదము (1) లో ఏమియున్నప్పటికిని, ఈ చట్టము క్రింద ఒక అపరాధము ఏదేని ప్రభుత్వ శాఖ లేక దాని యొక్క ఏదేని అధీనస్థ సంస్థ చేసియుండి, అట్టి శాఖాధిపతి లేక దాని అధీనస్థ సంస్థ కాకుండా, ఎవరేని అధికారి యొక్క సమ్మతితో లేక మౌనానుకూలతతో లేక ఎవరేని అధికారికి ఆపాదించదగిన ఏదేని నిర్లక్ష్యము వలన జరిగినదని రుజువైన యెడల అట్టి అధికారి ఆ అపరాధము చేసినట్లు భావించవలెను, తదనుసారముగా చర్యలు జరుపబడి మరియు శిక్షింపబడుటకు పాత్రుడగును.

## అధ్యాయము -VII
## వివిధములు.

కేంద్ర ప్రభుత్వముచే ఆదేశములు.

42.(1) భారతదేశ సార్వభౌమత మరియు అఖండత, రాజ్యము యొక్క భద్రత, విదేశములతో స్నేహపూర్వక సంబంధములు, పౌరభద్రత, సభ్యత లేక నైతికతల హితమునునుసరించి కేంద్ర ప్రభుత్వము ఆయాసమయములందు తాను అవసరమని భావించునట్టి ఆదేశములను ప్రాధికార సంస్థకు జారీచేయవచ్చును.

(2) పైన తెలిపిన నిబంధనలకు భంగము కలుగకుండ ప్రాధికార సంస్థ తన అధికారములను వినియోగించుటలో లేక కృత్యములను నిర్వ ర్తించుటలో కేంద్ర ప్రభుత్వ ముచే ఆయా సమయములందు విధాన ప్రశ్నలపై వ్రాతమూలకముగా ఇవ్వబడునట్టి ఆదేశములకు బద్ధమైయుండవలెను:

అయితే, ఆచరణీయమైనంత వరకు, ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద ఇవ్వబడి ఏదేని ఆదేశమును గురించి తన అభిప్రాయములను తెలియజేసేందుకు ప్రాధికార సంస్థకు తగిన అవకాశమునివ్వవలెను.

(3) ఒక ప్రశ్న విధానము సంబంధించినదా, కాదా అను దానిపై కేంద్ర ప్రభుత్వము యొక్క నిర్ణయము అంతిమమైనదై యుండును.

ప్రాధికార సంస్థ సభ్యులు, అధికారులు మరియు ఉద్యోగులు పబ్లిక్ సేవకులుగా ఉండుట. 1860లోని 45వది.

43. ఈ చట్టము యొక్క ఏవేని నిబంధనలననుసరించి పనిచేయు లేక పని చేయుటకు ఉద్దేశించిన ప్రాధికార సంస్థ యొక్క ఛైర్-పర్సన్, సభ్యులు, అధికారులు మరియు ఇతర ఉద్యోగులు భారత శిక్షా స్మృతి యొక్క 21వ పరిచ్ఛేదపు అర్థములో పబ్లిక్ సేవకులుగా భావింపబడుదురు.

అధికారితా పరిధి యొక్క అడ్డంకి.

44. ఈ చట్టముచే లేక దానిక్రింద నిశ్చయించుటకు ప్రాధికార సంస్థకు అధికార మొసగబడిన ఏదేని విషయముపై సివిలు న్యాయస్థానమునకు అధికారితా పరిధి ఉండదు.

సద్భావముతో చేసిన చర్యలకు రక్షణ.

45. ఈ చట్టము లేక దాని క్రింద చేయబడిన నియమములు లేక వినియమముల ననుసరించి సద్భావముతో చేసిన లేక చేయుటకు ఉద్దేశించినదేనికైనను కేంద్ర ప్రభుత్వము లేక ప్రాధికార సంస్థ లేక ఎవరేని సభ్యుడు, అధికారి లేక ఇతర ఉద్యోగులపై ఎట్టి దావా, అభియోగము లేక ఇతర న్యాయబద్ధమైన చర్యలు ఉండవు.

సంపద మరియు ఆదాయములపై పన్ను నుండి మినహాయింపు. 1957లోని 27వది 1961లోని 43వది.

46. సంపద పన్ను చట్టము, 1957, ఆదాయపు పన్ను చట్టము, 1961, లేక సంపద, ఆదాయము, లాభము లేక లబ్ధులపై పన్నుకు సంబంధించి తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర చట్టములో ఏమియున్నప్పటికిని, ప్రాధికార సంస్థ సంపద పన్ను, ఆదాయపు పన్ను లేక అది ఆర్జించిన సంపద, ఆదాయము, లాభములు లెక లబ్ధులకు సంబంధించిన ఏవేని ఇతర పన్నులను చెల్లించవలసిన బాధ్యత ఉండదు.

అపరాధముల సంజ్ఞానము.

47. ఈ చట్టము క్రింద శిక్షింపబడదగిన అపరాధమును, ప్రాధికార సంస్థచే లేక ఈ ప్రయోజనము నిమిత్తము ప్రాధికార సంస్థచే ప్రాధికారమొసగబడిన ఎవరేని అధికారిచే వ్రాత పూర్వకమైన ఫిర్యాదు చేయబడిననే తప్ప, ఏ న్యాయస్థానముగాని సంజ్ఞానము చేయరాదు.

అధికారముల ప్రత్యాయోజనము.

48. ప్రాధికార సంస్థ, ఉత్తర్వులో నిర్దిష్టపరచబడునట్టి ఏవేని షరతులు మరియు పరిమితులకు అధ్యధీనమై, సాధారణముగా లేక వ్రాతమూలకమైన ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా, ఈ చట్టము క్రింద తాను అవసరమని భావించునట్టి అధికారములను మరియు కృత్యములను (వివాదములను పరిష్కరించు అధికారము మరియు వినియమములు చేయు అధికార ములు మినహా) ప్రాధికార సంస్థ యొక్క ఛైర్-పర్సన్ లేక ఎవరేని సభ్యుడు లేక అధికారికి ప్రత్యాయోజనము చేయవచ్చును.

ప్రాధికార సంస్థను అధిక్రమించుటకు కేంద్ర ప్రభుత్వమునకు అధికారము.

49.(1) కేంద్ర ప్రభుత్వము ఎప్పుడైనను,-

(ఎ) తీవ్రమైన అత్యవసర పరిస్థితివల్ల ప్రాధికార సంస్థ ఈ చట్టపు నిబంధనల ద్వారా లేక వాటి క్రింద తనపై విధించబడిన కృత్యములను లేక కర్తవ్యము లను నిర్వ ర్తించలేక పోయినదని; లేక

F-25

(బి) ఈ చట్టము క్రింద కేంద్ర ప్రభుత్వము జారీచేసిన ఏదేని ఆదేశమును పాటించుటలో లేక ఈ చట్టపు నిబంధనల ద్వారా లేక వాటిక్రింద ప్రాధికార సంస్థపై విధించబడిన కృత్యములను మరియు కర్తవ్యములను నెరవేర్చుటలో నిరంతరముగా వ్యతిక్రమము చేసినదని మరియు అట్టి వ్యతిక్రమము ఫలితంగా ప్రాధికార సంస్థ యొక్క ఆర్థిక పరిస్థితి లేక ఏదేని విమానాశ్రయము, హెలిపోర్టు, విమాన ప్రదేశము (ఎయిర్‌స్ట్రిప్), సివిల్ ప్రాంగణము, విమానయాన కమ్యూనికేషను/సందేశ కేంద్రము యొక్క పరిపాలన క్షీణించినదని; లేక

(సి) అట్టి పరిస్థితులు ఏర్పడినందున ప్రజాహితము దృష్ట్యా అట్లు చేయవలసిన అవసరమున్నదని,

అభిప్రాయపడినచో, కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా, అందులో నిర్దిష్టపరచబడునట్టి కాలావధిపాటు, ఆరుమాసములకు మించకుండా ప్రాధికార సంస్థను అధిక్రమించవచ్చును:

అయితే, ఖండము (బి)లో పేర్కొనబడిన కారణముల వలన, ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద అధిసూచనను జారీచేయుటకు ముందు ప్రాధికార సంస్థను ఎందుకు అధిక్రమించ రాదోనను కారణమును చూపుటకు యుక్తమైన అవకాశమును దానికీయ వలెను మరియు ప్రాధికార సంస్థ యొక్క విశదీకరణలు మరియు ఆక్షేపణలు ఏవైన ఉన్నచో వాటిని పర్యాలోచించవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రాధికార సంస్థను అధిక్రమించుచూ అధిసూచన ప్రచురించబడిన మీదట,-

(ఎ) అధిక్రమించబడిన తేదీ నుండి సభ్యులు అందరూ అట్టి తమ పదవులను ఖాళీ చేయవలెను;

(బి) ఈ చట్టము యొక్క నిబంధనల ద్వారా లేక వాటి క్రింద ప్రాధికార సంస్థచే లేక దాని తరఫున వినియోగించబడు లేక నిర్వర్తించబడు అన్ని అధికారములు, కృత్యములు మరియు కర్తవ్యములను ఉప-పరిచ్ఛేదము (3) క్రింద ప్రాధికార సంస్థ తిరిగి ఏర్పాటు చేయబడునంత వరకు, కేంద్ర ప్రభుత్వము ఆదేశించునట్టి వ్యక్తి లేక వ్యక్తులు వినియోగించవలెను మరియు నిర్వర్తించ వలెను.

(సి) ప్రాధికార సంస్థ స్వామ్యము లేక నియంత్రణ కలిగియున్న ఆస్తి యావత్తూ ఉప-పరిచ్ఛేదము (3) క్రింద ప్రాధికార సంస్థ తిరిగి ఏర్పాటు చేయబడు వరకు కేంద్ర ప్రభుత్వమునందు నిహితము కావలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జారీచేయబడిన అధిసూచనలో నిర్ధిష్టపరచినట్టి అధిక్రమణ కాలావధి ముగిసిన పిమ్మట, కేంద్ర ప్రభుత్వము,-

(ఎ) తాము అవసరమని భావించు విధముగా, ఆరుమాసములకు మించనట్టి తదుపరి కాలావధిపాటు అధిక్రమణ కాలావధిని పొడిగించవచ్చును; లేక

(బి) క్రొత్త నియామకము ద్వారా ప్రాధికార సంస్థను తిరిగి ఏర్పాటుచేయవచ్చును మరియు అట్టి సందర్భములో ఉప-పరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఎ) క్రింద తమ పదవులను ఖాళీచేసిన సభ్యులనెవరినైనను, నియామకమునకు అనర్హులుగా భావించరాదు:

అయితే, కేంద్ర ప్రభుత్వము, అధిక్రమణ కాలావధి ముగియుటకు ముందు ఎప్పుడైనను, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద మొదట్లో నిర్ధిష్టపరచినట్లుగా లేక ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద పొడిగించబడినట్లుగా ఈ ఉప-పరిచ్ఛేదపు ఖండము (బి) క్రింద చర్య తీసుకొనవచ్చును.

(4) కేంద్ర ప్రభుత్వమ, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచనను జారీచేయించవలెను, మరియు ఈ పరిచ్ఛేదము క్రింద తీసుకొనిన ఏదేని చర్య యొక్కయు అట్టి చర్య తీసుకొనుటకు దోహదపడిన పరిస్థితుల యొక్కయు పూర్తి నివేదికను అత్యంత శీఘ్రముగా పార్లమెంటు యొక్క ఉభయ సభలయందుంచవలెను.

ఇతర శాసనముల వర్తింపుకు అడ్డంకి కాదు.

50. ఈ చట్టము యొక్క నిబంధనలు అదనముగా ఉండునేగాని, తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము యొక్క నిబంధనలను న్యూనపరచునదిగా ఉండదు.

నియమములు చేయుటకు అధికారము.

51.(1) కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ చట్టపు నిబంధనలను నెరవేర్చుటకు నియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకించి మరియు పైన తెలిపిన అధికారము యొక్క సాధారణతకు భంగము కలుగకుండా ఈ క్రింది అన్నింటి లేక ఏవేని కొన్ని విషయములను నిబంధించుచూ అట్టి నియమాలు చేయవచ్చును, అవేవనగా:-

(ఎ) 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ఛైర్-పర్సన్ మరియు ఇతర సభ్యులకు చెల్లించవలసిన జీతములు, భత్యములు మరియు ఇతగ సేవా షరతుల కొరకు;

(బి) 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద ప్రాధికార సంస్థ ఎవరి సమక్షములో పదవీ స్వీకార ప్రమాణము మరియు రహస్య గోపనప్రమాణము చేయవలెనో, దాని ప్రరూపము మరియు రీతి మరియు దానిక్రింద చేవ్రాలు చేయడం కొరకు;

(సి) 7వ పరిచ్ఛేదము క్రింద ఛైర్-పర్సన్‌చే వినియోగింపబడవలసిన అధికారములు మరియు నిర్వర్తించవలసిన కృత్యముల కొరకు;

(డి) 8వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ఏదేని విచారణను నిర్వహించుటకైన ప్రక్రియ కొరకు;

(ఇ) 9వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద ప్రాధికార సంస్థ యొక్క కార్యదర్శి, అధికారులు మరియు ఇతర ఉద్యోగులకు చెల్లించవలసిన జీత భత్యములు మరియు ఇతర సేవా నిబంధనలు మరియు షరతుల కొరకు;

(ఎఫ్) 13వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (డి) క్రింద సేవ యొక్క నాణ్యత, నిరంతరత మరియు విశ్వసనీయతకు సంబంధించి ఆచరించు ప్రమాణాలను పర్యవేక్షించుట కొరకు;

(జి) 14వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద సేవలనందించు వారిచే అవసరమైన అకౌంటు పుస్తకములు లేక ఇతర దస్తావేజుల నిర్వహణ కొరకు;

(హెచ్) 18వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద ఫీజుతో కూడియున్న ప్రరూపమును సత్యాపన చేయవలసిన ప్రరూపము మరియు రీతి కొరకు;

(ఐ) 22వ పరిచ్ఛేదము క్రింద అపిలేటు ట్రిబ్యునలు యొక్క ఛైర్-పర్సన్ మరియు ఇతర సభ్యులకు చెల్లించవలసిన జీతభత్యములు మరియు ఇతర సేవా నిబంధనలు, షరతుల కొరకు;

(జె) 25వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద అపిలేట్ ట్రిబ్యునలు యొక్క అట్టి అధికారులు మరియు ఉద్యోగులకు చెల్లించవలసిన జీతభత్యములు మరియు ఇతర సేవా షరతుల కొరకు;

(కె) 29వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఎ) క్రింద ప్రాధికార సంస్థకు గల సివిలు న్యాయస్థానపు అధికారములకు సంబంధించిన విషయముల కొరకు;

(ఎల్) 33వ పరిచ్ఛేదము క్రింద ప్రాదికార సంస్థచే ప్రతి ఆర్థిక సంవత్సరములో అట్టి సమయములో తయారుచేయవలసిన దాని బడ్జెటు యొక్క ప్రరూపము కొరకు;

(ఎమ్) 35వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రాధికార సంస్థచే నిర్వహించబడవలసిన సరైన లెక్కలు మరియు ఇతర సంబంధిత రికార్డులు మరియు తయారుచేయవలసిన వార్షిక లెక్కల వివరణల ప్రరూపము కొరకు;

(ఎన్) 36వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రాధికార సంస్థచే అందజేయబడవలసిన రిటర్నులు మరియు వివరణల ప్రరూపము, రీతి మరియు వాటి సమయము కొరకు;

(ఓ) 36వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ప్రాధికార సంస్థచే వార్షిక నివేదిక తయారు చేయబడవలసిన ప్రరూపము మరియు సమయము కొరకు; మరియు

(పి) నియమముల ద్వారా నిబంధించబడవలసిన, విహితపరచబడవలసిన లేక విహితపరచదగు ఏదేని ఇతర విషయము కొరకు.

వినియమములు చేయుటకు అధికారము.

52.(1) ప్రాధికార సంస్థ, అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా మరియు కేంద్ర ప్రభుత్వము యొక్క పూర్వానుమతితో, ఈ చట్టపు ప్రయోజనాలను నెరవే(ర్చ)టకు, ఈ చట్టము మరియు దాని క్రింద చేసిన నియమములకు అసంగతముగా ఉండని వినియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకించియు, పైన తెలిపిన అధికారముల యొక్క సాధారణతకు భంగము కలుగకుండ ఈ క్రింది అన్నింటి లేక ఏవేని కొన్ని విషయముల కొరకు అట్టి వినియమములను చేయవచ్చును, అవేవనగా:-

(ఎ) 9వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద నిపుణులను మరియు వృత్తిపరమైన వారిని నిమగ్నించుటకు అనుసరించు ప్రక్రియ కొరకు;

(బి) 10వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రాధికార సంస్థ యొక్క సమావేశముల ప్రదేశములు మరియు సమయము మరియు అట్టి సమావేశ ములలో అనుసరించవలసిన ప్రక్రియ (వాటి సమవేశములందున్న కోరముతో సహా) కొరకు;

(సి) వినియమముల ద్వారా, నిర్దిష్టపరచబడవలసిన, లేక నిర్ధిష్టపరచదగు అవసరమైన ఏదేని ఇతర విషయము కొరకు.

నియమములు మరియు వినియమములను పార్లమెంటు సమక్షమున ఉంచుట..

53. ఈ పరిచ్ఛేదము క్రింద కేంద్ర ప్రభుత్వముచే చేయబడిన ప్రతి నియమమును మరియు ప్రాధికార సంస్థచే చేయబడిన ప్రతి వినియమమును అది చేయబడిన పిమ్మట వీలైనంత త్వరితముగ పార్లమెంటు అధివేశనములోనున్న సమయమున మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను. ఆ ముప్పది దినములు ఒకే అధివేశనములోగాని లేక వెనువెంటనే వచ్చు రెండు లేక అంతకంటే ఎక్కువ అనుక్రమ అధివేశనములలోగాని చేరియుండవచ్చును. అది అట్లు ఉంచబడిన అధి వేశనము గాని, దాని అవ్యవహితానంతర అధివేశనముగాని ముగియుటకు పూర్వము ఆ నియమము లేక వినియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో లేక ఆ నియమము లేక వినియమము చేయబడరాదని ఉభయసదనములు అంగీకరించినచో, అటు పిమ్మట ఆ నియమము లేక వినియమము అట్లు మార్పుచేయబడిన రూపములో

F - 26

మాత్రమే ప్రభావము కలిగియుండును లేక సందర్భానుసారముగా ప్రభావరహితమై యుండును; అయినప్పటికినీ, ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని అంతకు పూర్వము ఆ నియమము లేక వినియమము క్రింద చేయబడిన దేనియొక్క శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

కొన్ని శాసనముల యొక్క సవరణ.

54. ఈ చట్టమునకున్న అనుసూచీలో నిర్దిష్టపరచబడిన శాసనములను దానిలో నిర్దిష్టపరచబడిన విధముగా సవరించబడవలెను మరియు అట్టి సవరణలు ప్రాధికార సంస్థ స్థాపించబడిన తేదీ నుండి అమలులోనికి వచ్చును.

చిక్కులను తొలగించుటకు అధికారము.

55. ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుటలో ఏదేని చిక్కు ఏర్పడినపుడు, కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో ఉత్తర్వును ప్రచురించుట ద్వారా, ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేనట్టి మరియు అట్టి చిక్కును తొలగించుటకు ఆవశ్యకము మరియు ఉపయుక్తమని భావించునట్టి నిబంధనలను చేయవచ్చును:

అయితే, ఈ చట్టము ప్రారంభమైన తేదీ నుండి రెండు సంవత్సరములు ముగిసిన పిమ్మట, అట్టి ఏ ఉత్తర్వునుగాని చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి ఉత్తర్వు, దానిని చేసిన వెంటనే పార్లమెంటు ఉభయసదనముల సమక్షములో ఉంచబడవలెను.

## అనుసూచి

### [54వ పరిచ్ఛేదమును చూడుము]

### వాయుయాన చట్టము, 1934నకు సవరణ.

### (1934లోని 22వది)

5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఎబి)లో "లేక విమాన రవాణా సేవల నిర్వాహకుల టారిఫ్ పై పునరీక్షణ" అను పదములకు బదులుగా "[భారత విమానాశ్రయముల ఆర్థిక క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ చట్టము, 2008 యొక్క 13వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఎ)లో నిర్దేశించబడిన టారిఫేతర] లేక విమాన రవాణా సేవల నిర్వాహకుల టారిఫ్ పై పునరీక్షణ" అను పదములను ఉంచవలెను.

### భారత విమానాశ్రయముల ప్రాధికార సంస్థ చట్టము, 1994

### (1994లోని 55వది)

1. 22-ఏ పరిచ్ఛేదములో, ప్రారంభపు భాగములో "ప్రాధికార సంస్థ,-" అను పదముల నుండి చివరన "ప్రయోజనముల నిమిత్తము" వరకు గల పదములకు బదులుగా, ఈ క్రింది దానిని ఉంచవలెను:-

"ప్రాధికార సంస్థ,-

(i) ఈ విషయములో కేంద్ర ప్రభుత్వ పూర్వామోదము పొందిన తరువాత భారత విమానాశ్రయముల ఆర్థిక క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ చట్టము, 2008 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (హెచ్)లో నిర్దేశింపబడిన ప్రధాన విమానాశ్రయము కానట్టి ఇతర విమానాశ్రయము వద్ద విమానము ఎక్కు ప్రయాణీకుల నుండి విహితపరచబడు రేటు ప్రకారము అభివృద్ధి ఫీజులను విధించి వసూలు చేయవచ్చును;

(ii) భారత విమానాశ్రయముల ఆర్థిక క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ చట్టము, 2008 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (హెచ్)లో నిర్దేశింపబడిన ప్రధాన విమానాశ్రయముల వద్ద విమానము ఎక్కు ప్రయాణీకుల నుండి, భారత విమానాశ్రయముల ఆర్థిక క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ చట్టము, 2008 యొక్క 13వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బి) క్రింద నిర్ధారించబడు రేటు ప్రకారము అభివృద్ధి ఫీజులను విధించి వసూలు చేయవచ్చును,

మరియు అట్టి ఫీజును ప్రాధికార సంస్థకు జమ చేయవలెను మరియు వాటిని విహిత పరచబడిన రీతిలో క్రమబద్ధీకరించి, ఈ క్రింది ప్రయోజనముల నిమిత్తము వినియోగించవలెను;-"

2. 41వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) లోని ఖండము (ఇఇ)లో, "అభివృద్ధి ఫీజు రేటు మరియు" అనుపదములకు బదులుగా "ప్రధాన విమానాశ్రయములు కానట్టి ఇతర విమానాశ్రయములకు సంబంధించిన అభివృద్ధి ఫీజు యొక్క రేటు మరియు", అను పదములను ఉంచవలెను.